# శిల్పకళా వేదికలో 'స్టడీ ట్రైబ్' బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులు

**• జేఎన్‌టీయూ మేనేజ్‌మెంట్ కాలేజీ నుంచి ఇద్దరు ఎంపిక**

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులకు స్టూడెంట్ ట్రైబ్ (ఎస్‌టీ) బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులను అందజేసింది. శిల్పకళా వేదికలో గురువారం జరిగిన స్టార్ స్టడెడ్ నైట్ కార్యక్రమంలో జేఎన్‌టీయూ మేనేజ్‌మెంట్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులకు ఎంపికయ్యారు. టీబీఏ విభాగం నుంచి మీసాల నవీన్‌కుమార్, ఎంబీఏ నుంచి భవానీ.. నిర్వాహకుల చేతులమీదుగా బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న అధ్యాపకులకు కళాశాల విద్యార్థులు, సహచర ఆచార్యులు అభినందనలు తెలిపారు.




బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డును అందుకుంటున్న నవీన్‌కుమార్

---

# యూజీసీ ప్రతిపాదనలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా ప్రతిపాదనలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ వి బాలకిష్టారెడ్డి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ యూజీసీ ప్రతిపాదనలు రాష్ట్రాల హక్కులను హరించే విధంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రాల అధికారాలను కేంద్రీకృతం చేసి విశ్వవిద్యాలయాల పాలనను కేంద్రం చేతుల్లోకి వీసీల నియామకానికి సంబంధించి ప్రస్తుత విధానం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం, విశ్వవిద్యాలయం, యూజీసీ నుంచి ఒకరు చొప్పున ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ ఏర్పడుతుందని వివరించారు. ఈ విధానం బాగుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, విశ్వవిద్యాలయం, కేంద్ర ప్రభుత్వం పాత్ర ఇందులో ఉందని చెప్పారు. ఆ సెర్చ్ కమిటీ పరిశీలించి ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లతో జాబితాను తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తుందని వివరించారు. కానీ యూజీసీ ప్రతిపాదనల్లో రాష్ట్ర ప్రభుత్వాలకు వీసీల నియామకంలో ఎలాంటి పాత్ర లేదన్నారు. ఇంకోవైపు వీసీలుగా నియామకం కావాలంటే ప్రొఫెసర్‌గా పనిచేయాల్సిన అవసరం లేదనీ, ఏ రంగంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం నియమించడానికి అవకాశం ఉందని చెప్పారు. విశ్వవిద్యాలయాలపై రాజకీయ జోక్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యూజీసీ నుంచి రాష్ట్రాలకు ఎలాంటి నిధులు రావడం లేదన్నారు. అలాంటప్పుడు విధానాలు రూపొందించి దాన్ని అమలు చేయాలనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అయితే కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు ఉన్నట్టుగా వీసీల పదవీకాలం ఐదేండ్లు ఉంటే బాగుంటుందని చెప్పారు.


**ITI Limited**

**Extn-02 TENDER-DEC-2024/7541**

**Lease Wanted**

ITI Ltd. Hyd is looking for office space. Tender document may be collected from below address betn 24-30 Jan 25.
Due date 31.01.25, @1100AM
Opening 31.01.25 @1130AM

**GM-MSP HYD**

ITI Ltd,301, 3rd Floor, Babukhan Estate, Basheerbagh, Hyd-01. 9804802100